ప్రజాశక్తి

శుక్రవారం 15 డిసెంబర్ 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



మాట్లాడుతున్న సిఐటియు సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య

ఆశా వర్కర్లకు

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- గ్రూప్ ఇన్సూరెన్స్ కట్టాలి
- ధర్నాకు పలు ప్రజా సంఘాల మద్దతు
- కలెక్టరేట్ వద్ద 36 గంటల ధర్నా ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్, ప్రభుత్వ సెలవులు కల్పించాలని కోరుతూ ప్రకాశం భవనం వద్ద 36 గంటల ధర్నా గురువారం ప్రారంభమైంది. ఈ ధర్నాకు యూనియన్ నాయకురాలు పరిశుద్ధం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆశ వర్కర్ల పై పనిభారం పెరిగిందన్నారు. 24 గంటలు చాకిరి చేస్తున్నారన్నారు. సిబ్బంది చేయాల్సిన అనేక పనులను బెదిరించి వేధించి ఆశాలతో చేయిస్తున్నారని తెలిపారు. మొబైల్ వర్క్ శిక్షణ ఇవ్వకుండా 14 రకాల యాప్స్ ద్వారా పనిచేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ రాక ఫోన్లు పనిచేయకపోయినా ఆశా వర్కర్‌ను బాధ్యులు చేస్తూ నిందిస్తున్నారన్నారు. సెల్ ఫోన్లు పనిచేయకపోతే సొంత ఫోన్లు కొని పని చేయాలని లేకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులు నిత్యకృత్య మయ్యాయన్నారు. సిఐటియు సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య మాట్లాడుతూ ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ సెలవులతో పాటు మెడికల్ లీవ్స్ వేతనంతో కూడిన మెటర్నటీ లీవులు ఇవ్వాలన్నారు. ఏ కారణంతో ఆశా వర్కర్ మరణించిన రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాకే ఆశా వర్కర్ల చేత ఉద్యోగ ▶ 2లో

అంగన్‌వాడీల ఘోష పట్టదా..?

- సిఎం జగన్ హామీ అమలు చేయనందునే సమ్మెలోకి
- జిల్లా వ్యాప్తంగా 13 ప్రాజెక్టుల వద్ద మూడు రోజులుగా ఆందోళన
- ఒంగోలులో అంగన్‌వాడీలకు మద్దతు తెలిపిన టిడిపి నేత దామచర్ల



సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

తెలంగాణా రాష్ట్రంలో ఇచ్చే వేతనం కన్నా వెయ్యి రూపాయలు అదనంగా అంగన్ వాడీలకు వేతనం ఇస్తాం. ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్షనేతగానూ.. ప్రస్తుతం సిఎంగా ఉన్న వైఎస్ జగన్ ఇచ్చిన హామీ ఇదీ. ఎన్నికల మేనిఫెస్టోలోనూ ఈ అంశాన్ని పెట్టారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పూర్తవుతోంది. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి. సిఎం అయ్యాక జగన్ ఈహామీని మరిచిపోయారు. ఇప్పటి వరకూ అమలు చేయలేదు. అంగన్‌వాడీ ఘోష సిఎం జగన్‌కు పట్టడం లేదు. గడ్డితిని బతకాలా? మేము అని అంగన్‌వాడీలు ప్రశ్నిస్తున్నారు. పలుసార్లు అంగన్‌వాడీల యూనియన్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ డిమాండ్లను తీసుకుపోయారు. అయినప్పటికీ చీమ కుట్టినట్లు కూడా లేదు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయారు. పెంచుతామని మంత్రులూ హామీలు ఇచ్చారు. ఆచరణలో పైసా కూడా పెంచలేదు. అంగన్‌వాడీలను వేధించే కొత్త యాప్‌లు పెట్టారు. పనిభారం పెంచారు. వేతనం మాత్రం రూపాయి కూడా పెంచలేదు. పెరుగుతున్న ధరలు ఎలా ఉన్నాయో చూస్తున్నాం. చాలీచాలని వేతనాలతో అంగన్ వాడీలు ఎలా బతకాలనే ఆలోచన ప్రభుత్వ పెద్దలకు కలుగడంలేదు. ఆందోళనలు చేస్తే వారిపై కఠిన కేసులు బనాయించడం, ఇళ్లకు పోలీసులను పంపి వేధించడం, ముందుగానే సమ్మెలకు వెళ్లవద్దంటూ నోటీసులు ఇవ్వడం చేస్తున్నారు. అంగన్‌వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు. ప్రతిపక్ష నేతగా ఉన్నపుడు ఇచ్చిన హామీని మాత్రమే అమలు చేయాలని కోరుతున్నారు. ఇచ్చిన హామీని పూర్తిగా తుంగలో తొక్కారు. అంగన్‌వాడీలు అంటే ఎంతో చులకనగా చూస్తున్నారు. రాజకీయ వేధింపులకు గురిచేస్తున్నారు. గత ప్రభుత్వం కంటే దారుణంగా వ్యవహరిస్తున్నారని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా అంగన్‌వాడీలు రోడ్లపైకి వచ్చారు. ఇల్లూవాకిళ్లూ వదిలి పెట్టారు. జిల్లాలోని 13 అంగన్‌వాడీ ప్రాజెక్టుల వద్ద ఆందోళనలు చేపట్టారు. సిఎం ఇచ్చిన హామీ అమలు చేయనందునే సమ్మెలోకి వెళ్లారు. ఇప్పటి వరకూ చూసీ చూసీ విసుగెత్తి అనివార్యంగా సమ్మెలోకి వెళ్లారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు.వివిధ రూపాల్లో నిరసనలు చేస్తున్నారు. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలను తాళాలు పెట్టారు. అందరూ మూకుమ్మడిగా ప్రాజెక్టు కార్యాలయాల వద్ద కూర్చున్నారు. అక్కడే భోజనం చేస్తున్నారు. అక్కడే నిద్ర కూడా పోతున్నారు. 5,500 మందికిపైగా అంగన్‌వాడీలు సమ్మెలో ఉన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతృత్వం లో ఈ సమ్మె సాగుతోంది. సిఐటియు నేతలు కూడా అంగన్‌వాడీల సమ్మెలో ▶ 2లో

అంగన్‌వాడీల జోలికొస్తే..

ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు

- సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి గంగయ్య
- అంగన్‌వాడీల సమ్మెకు పలు సంఘాల మద్దతు



మాట్లాడుతున్న గంగయ్య

ప్రజాశక్తి-బాపట్ల


అంగన్‌వాడీల ఉద్యమాన్ని అణచివేసిన ఏ ప్రభుత్వం బతికి బట్ట కట్టలేదని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె గురువారం మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు అనేక ఆంక్షలు విధిస్తూ వారి ఉద్యమాలను అణగదొక్కేందుకు చూస్తున్న వైసిపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవన్నారు. సమ్మెలో పాల్గొంటే కేసులు పెడతామని అంగన్‌వాడీలను బెరి స్తున్నారన్నారు. ఇలాంటి బెదిరింపులకు అంగన్‌వాడీలు భయపడేవారు కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం కంటే రూ వెయ్యి అదనంగా ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు.

టిడిపి మద్దతు

అంగన్‌వాడీల సమస్యల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే అంగన్‌వాడీలు సమ్మె దిగాల్సి వచ్చినట్లు టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేస్తున్న నరేంద్ర వర్మ తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన శివన్నారాయణ మాట్లాడుతూ విధి నిర్వాహణలో చనిపోయిన అంగన్‌వాడీ కుటుంబంలో ఒకరి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు.

జోలి పట్టి అంగన్‌వాడీల నిరసన

సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలకు జోలి పట్టి నిరసన తెటిపారు. అంగన్‌వాడీల సమ్మెకు ▶ 2లో



అంగన్‌వాడీల ఘోష పట్టదా..?

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని ప్రసంగిస్తున్నారు. అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నారు. తెలంగాణా కన్నా వెయ్యి అదనంగా వేతనం ఇస్తామన్నది ప్రధాన హామీ. దీని ప్రకారం అంగన్‌వాడీలకు రూ.15వేలు ఇవ్వాల్సి ఉంది. ప్రస్తుతం రూ.10వేలు ఇస్తున్నారు. కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాల్సి ఉంది. ఈ డిమాండ్ కూడా అంగన్‌వాడీలు చేస్తున్నారు. ఇచ్చిన కొద్దిపాటి హామీనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధంగా కనిపించడం లేదు. ముఖఆధార్ చిత్రం తీసే యాప్‌ను తొలగించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేస్తున్నారు. ఇవన్నీ న్యాయబద్ధమైనవే. ఐదేళ్లూ ఇలాగే సాగదీశారు. నాన్చుతూ వచ్చారు. ఇపుడు ఎన్నికల సమయం వచ్చినా పట్టించుకోక పోవడమే విడ్డూరంగా ఉంది. ఒంగోలులోని అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల శిబిరం వద్దకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్ వెళ్లారు. అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు.

అంగన్‌వాడీ జోలికొస్తే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు

(మొదటిపేజీ తరువాయి)

యుటిఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు తాతా జయప్రకాశ్ నారాయణ, జనసేన నాయకురాలు తులసి కుమారి, యుటిఎఫ్ నాయకులు వై.భాస్కరరావు, రాజేష్, పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం

సిఐటియు నగర ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసులు

ఒంగోలు కలెక్టరేట్ : అంగన్‌వాడీ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిఐటియు ఒంగోలు నగర ఉపాధ్యక్షుడు దామా శ్రీనివాసులు విమర్శించారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ పీడీ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె కొనసాగుతోంది. 3వ రోజు సమ్మెను ప్రారంభించిన దామా శ్రీనివాసులు మాట్లాడుతూ బుధవారం రాత్రి నుంచి సచివాలయ, రెవెన్యూ ఉద్యోగులతో అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి బలవంతంగా వాటిని ప్రారంభించడం దుర్మార్గమన్నారు. ఇలాంటి ప్రభుత్వ దుర్మార్గ చర్యలను ప్రజలందరూ ఖండించాలని కోరారు. సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ అధ్యక్షులు, సిహెచ్.రాంబాబు, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటాన్ని కొనసాగించాలని కోరారు. న్యాయమై డిమాండ్ల సాధనకు జరిగే పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు పట్టణ ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజ్యలక్ష్మి, మున్సిపాలిటీ యూనియన్ నగర నాయకులు తేళ్ళ విజయ, శ్రీలక్ష్మి, పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శేషయ్య సంఘీభావం తెలిపారు. సమ్మెలో యూనియన్ నగర కార్యదర్శి కెవి.సుబ్బమ్మ,నాయకులు కె.ప్రశాంతి హేమీమా, జ్యోతి, శ్రీదేవి, నిర్మల, శేషమ్మ, పద్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పథకాలతో ప్రజలకు మేలు

ఎంపిడిఒ యుగకీర్తి

ప్రజాశక్తి-దర్శి

ప్రజా ప్రభుత్వ పథకాల వల్ల ప్రజలకు అన్ని రకాల మేలు జరుగుతుందని ఎంపీడీఓ కే యుగకీర్తి అన్నారు. గురువారం తాళ్లూరు మండలంలోని బెల్లంకొండావారిపాలెంలో సర్పంచ్ పోశం సుమలత అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలందరికి సమన్యాయంతో అందుతున్నాయని, అవి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సరస్వతి, ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీవల్లి, ఎంఈఓ-2 సుధాకర్, తూర్పుగంగవరం డాక్టర్, కార్యాలయ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగుల రాస్తారోకో

ప్రజాశక్తి- కొత్తపట్నం



రాస్తారోకోలో పాల్గొన్న విద్యార్థులు

ఇసుకారుసుల నుంచి తమ స్థలాలను కాపాడాలని కోరుతూ వికలాంగులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని పాదర్తి గ్రామంలో సర్వే 461/ఎలో 2016-17 సంవత్సరంలో 280 మంది వికలాంగులకు అప్పటి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఒక్కొక్కరికి రెండు సెంట్లు స్థలాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. ఆ స్థలాల్లో రేకుల షెడ్లు నిర్మించుకున్నట్లు తెలిపారు. కొందరూ ట్రాక్టర్ల యజమానులు ఆ స్థలాల్లో ఇసుక క్వారీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇసుకను తరలించి తమ జేబులు నింపుకుంటున్నట్లు తెలిపారు. ఈ విషయం గురించి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు పురిణి కుమారి, నాటారు శ్రీను, నాటారు వెంకటేశ్వరమ్మ, జజ్జన రాఘవరావు, నాయుడు బాలకోటయ్య పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-దొనకొండ

గ్రామాల్లో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, దొనకొండలో మాజీ ఎంపీపీ ఆదిమూలపు విజయనిర్మల, ప్రభుదాస్ ప్రభు ట్రస్టు ఏర్పాటు చేసి ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక రైల్వే కమ్యూనిటీ హాలులో ప్రభు ట్రస్టు ఆధ్వర్యంలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో సహితం ఒంగోలు కిమ్స్ వైద్యులు ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు వైద్యసేవలు అందించటం అభినందనీయమన్నారు. వైద్యశిబిరంలో కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు 339 మందికి షుగర్, బిపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, ఎంపీటీసీ అజయ్, కోప్షన్ గఫార్, కిమ్స్ డాక్టర్లు రామాంజనేయులు, ఉదయ్, కపిల్ కార్తికేయ, అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.26 వేలు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)



దీక్షా శిబిరంలోనే నిద్రిస్తున్న ఆశా వర్కర్లు

విరమణ చేయించాలన్నారు. ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, జీతంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కల్పన, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు జి.ఈశ్వరయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్. బాబు, సిఐటియు జిల్లా నాయకులు బంకా సుబ్బారావు, మాల్యాద్రి ధర్నాకు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ జిల్లా నాయకులు అనూష, అరుంధతి, అరుణ, విజయ కొండమ్మ, విశ్రాంతమ్మ, మరియమ్మ. లక్ష్మి, రాజమణి, నూర్జహాన్, సుశీల నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారంలో విఫలం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

విద్యాశాఖ సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ డంలో ప్రభుత్వం విఫలమైందని సమగ్ర శిక్ష ఉద్యోగులు అన్నారు. గురువారం స్థానిక మండల విద్యా శాఖ కార్యాలయం ఆవరణలో మండల విద్యాశాఖ అధికారి-2 కె నరసింహా రావుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ 20వ తేదీ నుంచి సమ్మెలో పాల్గొంటామని తెలిపారు. 16న పెన్‌డౌన్, 20 నుంచి నిరవధిక సమ్మెలో ఉంటామన్నారు.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

H.M.O.P.NO 68/2023

Between

పుట్టా @కాటూరి వెంకట శ్రావణి ..పిటిషనరు

వర్సెస్

కాటూరి ప్రతాప్ ... రెస్పాండెంట్

To

కాటూరి ప్రతాప్, తండ్రి శ్రీరాములు
నివాసం కోనంనేని వారి పాలెం గ్రామం
చీమకుర్తి మండలం ప్రకాశం జిల్లా

పై నెంబరు హెచ్ఎంఓపి విడాకులు కోరుచూ పిటీషన్ దాఖలు చేసి పై కోర్టు వారి ద్వారా తమరికి నోటీసు పంపిననూ ముట్టనందున పైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ద్వారా నోటీసు పంపడమైనది కనుక మీరు పై కోర్టు వారి ఎదుట తేదీ19-12-2023 న ఉదయం 10:30 కి హాజరై మీ ఆక్షేపణలు తెలపగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరుకానియడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడును

వాయిదా తేదీ : 19.12.2023

ఇట్లు
ఎన్.శ్రీనివాస్ ప్రసాద్
బి.అలేఖ్య,
జి.ప్రవల్లిక,
అడ్వకేట్స్,ఒంగోలు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

బాలాజీ నగర్ ఒంగోలు పట్టణముకు చెందిన వాకా వెంకట కృష్ణారెడ్డి తండ్రి బ్రహ్మారెడ్డి కు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. సమతా నగర్ పదవలైన్‌కు చెందిన 33 గదుల స్థలంకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లతో సమతా నగర్ స్థలం దగ్గర నుండి బాలాజీ నగర్ కు ఆటోలో వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోయినవి ఎక్కడ వెతికిన కనిపించలేదు డాక్యుమెంట్స్ (1) 2526/1996 (2) 921/1986 గల నెంబర్ల డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు సమాచారం ఇవ్వగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు
వాకా వెంకటకృష్ణారెడ్డి
తండ్రి బ్రహ్మారెడ్డి
బాలాజీ నగర్,ఒంగోలు.
సెల్ నెంబర్ : 9912326144

దస్తావేజులు పోయినవి.

మాక్లయింట్ అయిన తిమ్మిశెట్టి రమేష్ గారి భార్య గారివిక్రయ దస్తావేజు నెం: 4781/2014 Dt. 29-09-2014 Original దస్తావేజులు బాపట్ల పాత బస్టాండ్ వద్ద పోయినవి ఎవరికైనా దొరికిన యెడల క్రింది చిరునామాలో తెలియజేయవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు
K. RAVI BABU,
Advocate,
BAPATLA-522101.
Cell: 9885704649

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA 153/2023
in
IS 156/2021

Between:-

పోతిని రమాదేవి వగైరాలు .... పిటీషనర్సు

మరియు

పోతిని రాజ్యం వగైరాలు ..... రెస్పాండెంట్సు

To

R6) పోతిని వెంకట కృష్ణ సుభాష్ S/o లేటు శ్రీనివాసరావు కారంచేడు, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.19-12-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనియెడల మీ పరోక్షము నందు పిటీషను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేదీ: 19-12-2023 ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

మహారాజశ్రీ ఫ్యామిలీ మరియు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు

MVOP. NO85/2020

1.ఉప్పాల తిరుపతిరావు(డైడ్) మరియు ఇతరులు ...పిటిషనర్లు

మరియు

1.రాతి కింద వినోద్‌కుమార్ మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్

To

R2)పూసపాటి పుల్లంరాజు తండ్రి సుబ్బరాజు, వయస్సు 38 సంవత్సరాలు, కారు కొనుగోలు చేసిన వ్యక్తి ,కారు నెంబర్ AP 27 AX 1122 షిఫ్ట్ డిజైర్, డోర్ నెంబర్ 4-85 గాధంవారివీధి యనమదురు గ్రామం, పశ్చిమ గోదావరి జిల్లా.
ప్రస్తుత నివాసం : సమతా నగర్, 2వ లైన్ కర్నూల్ రోడ్డు, ఒంగోలు ప్రకాశం జిల్లా

పై నెంబర్ గల పిటిషన్ లో మీపై నష్టపరిహారం కొరకు పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు క్లెయిమ్ పిటిషన్ లో మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయు చున్నందున పేపర్ ప్రకటన ద్వారా కోర్టు వారు మీకు నోటీసులు ఆర్డర్ చేసి ఉన్నారు వాయిదా తేదీ 04-01-2024 మీ నోటీసు నిమిత్తం కావున వాయిదా ఉన్నది మీరు ఆరోజు ఉదయం 10:30 కి స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు అక్షేపనలు తెలుపుకొనవలెను లేని పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
యడవల్లి రమేష్
ఉయ్యూరి వెంకటేశ్వర్లు
పిటిషనర్ తరపు న్యాయవాదులు
ఒంగోలు

IN THE COURT OF THE M.A.C.T. CUM I ADDL. DIST. JUDGE AT MAHABUBNAGAR

O.P.No. 299 of 2022

Between:

Masanna Ananthamma & others **...Petitioners**

And

Mr.Emani Koti Reddy and others **...Respondents**

To,

Mr.Emani Koti Reddy, S/o Koti Reddy, aged about 50 years, occ: Driver of Car bearing No.TS-09-UB-8237, R/o. H.No.2-173, Housing Board Colony, Main Road, opp:DWMA office Ongole, Prakasham District, A.P. State, Cell 8309099866

(Respondent No.1)

NOTICE

Take notice of the fact that in the above O.P. the Hon'ble court directed the above named respondent No.1 to give your appearance before the Hon'ble court on: 05-01-2024 at 10:30 AM, Hence you the above named respondent No.1 is hereby direct to appear before the court without fail on the said date, otherwise the matter will be decided as exparte against you.

// By order of the court //

V.Gopal Yadav
Advocate Bandamendlpally,
Mahabubnagar Town and Disstrict
Cell No:9440895422

IN THE COURT OF HON'BLE XXV ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD

O.P.No. 1549 of 2022

Between:

R.Ravi Kumar ...Petitioner

AND

Kameswari Nandyala and others ...Respondents

To,

V.N.Prasanna Kumar S/o, Subba Rao, R/o,H.No:4-1-5-(37B), Raja Panagal Road, Ongole District (AP)-523001

...Respondent No.3

Take notice that the above petitioner had filed the above case against you for grant of compensation for the injuries sustained by me in motor accident and the case is posted to 08/02/2024 at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
M. RAJESH KHANNA
Advocate
Malakpet, Hyderabad.
Counsel for the Petitioner

టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

భవిష్యత్ గ్యారెంటీ టిడిపితోనే సాధ్యమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని బిళ్లగొంది పెంట, పోతురాజుపెంట, గౌతమబుద్ధుని కాలనీలో గురువారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ ఐటిడిఏ ద్వారా సింగల్ ఫేస్ కరెంటు అదే విధంగా చూడాలన్నారు. మంచినీటి సమస్య పరిష్కరించాలన్నారు. వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇవన్నీ సమకూర్చేవారని చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేసిన రోడ్డుకు పెరిగిన కంప కూడా తొలగించలేకపోయిందని విమర్శించారు. ఉపాధి హామీ



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పనులు కల్పించడం లేదన్నారు. దీంతో వలసలు వెళ్లాల్సివస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ మహిళలకు టీడీపీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పించారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతి ఒక్కరికీ ఏటా రూ.15 వేలు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతినెలా రూ.1500, అన్నదాతలకు ఏటా రూ.20 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు యువగళం ద్వారా ఉద్యోగాల కల్పన, దీపం పథకం ద్వారా ఏటా మూడు సిలిండర్లను ఉచితంగా అందజేస్తారన్నారు. గ్రామ ప్రజలకు ష్యూరిటీ బాండ్లను అందజేశారు. గ్రామాల్లోని బూత్ ఇన్‌ఛార్జులు ఇంటింటికీ వెళ్లి టీడీపీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి ప్రతి కుటుంబం సమాచారాన్ని టెలిగ్రామ్ బాట్లో అప్డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, తోటా మహేష్ నాయుడు, చెవుల అంజయ్య, చేదూరి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దోర్నాలలో 'స్పందన'

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలో శుక్రవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్న తహశీల్దారు వేణుగోపాల్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి రామిశెట్టి శ్రీలత తదితరులు పాల్గొంటారని తెలిపారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

మోజస్ కుటుంబానికి అండగా ఉంటాం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్‌లో పోలీసులచే అవమానించబడి ఆత్మహత్య చేసుకున్న నాగెపోగు మోజస్ కుటుంబానికి అండగా ఉంటామని ఎంఆర్‌పిఎస్ నాయకులు తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ మండాది పీటర్ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు.

నారాయణస్వామి ఆలయంలో వేలం పాటలు

ప్రజాశక్తి-సిఎస్ పురం: మండలంలోని మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయంలో వివిధ రకాల షాపుల నిర్వహణకు గురువారం దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలం పాటలు జరిగాయి. తేదీ 1.02.2024 నుంచి 31.01.2025వ తేదీ వరకు ఒక ఏడాది పాటు వివిధ రకాల ఐటమ్స్ నిర్వహణకు పాటలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కందుకూరు దేవదాయ పరిశీలకులు సత్యనారాయణ, ఛైర్మన్ కొమ్మినేని చిన్నఆదినారాయణ, ఇఓ రమణారెడ్డి, ట్రస్ట్ సభ్యులు కొండమ్మ, లక్ష్మమ్మ, వెంకటరావు పాటదారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌ను మార్చొద్దు

సిఎంకు జగన్‌కు వైసిపి నేతల విజ్ఞప్తి

ప్రజాశక్తి-మార్కాపురం

వచ్చే ఎన్నికల్లో యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి మంత్రి ఆదిమూలపు సురేష్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆ నియోజకవర్గ వైసిపి నేతలు, ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. యర్రగొండపాలెం నుంచి కాకుండా వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని కొండపి నియోజకవర్గం నుంచి పోటీ చేయించాలని వైసిపి అధిష్టానం తలచింది. మంత్రి డాక్టర్ సురేష్ అనుచరులు ఈ నిర్ణయాన్ని జీర్ణించుకోలేకున్నారు. ఈ మేరకు మార్కాపురం సమీపంలోని డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో యర్రగొండపాలెం నియోజకవర్గ ముఖ్య నేతలంతా గురువారం సమావేశమయ్యారు. మంత్రి సురేష్‌ను యర్రగొండపాలెం నుంచి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన మంత్రి సురేష్‌ను తాము వదులుకోబోమన్నారు. సిఎం జగన్ మంత్రి సురేష్ మార్పు విషయాన్ని పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పాల్గొన్న వారిలో పెద్దారవీడు మండల వైసిపి కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపిపి బెజవాడ పెద్దగురవయ్య, జడ్‌పిటిసి యేర్వ చలమారెడ్డి, పెద్దదోర్నాల మండల వైసిపి నాయకులు అమిరెడ్డి రామిరెడ్డి, మజీద్, త్రిపురాంతకం ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు పిచ్చయ్య, యర్రగొండపాలెం నుంచి మాజీ ఎఎంసి ఛైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ-2 రాజాల కొండారెడ్డి హెచ్చరించారు. మండలంలోని బోయమడుగుల, పిల్లిపల్లి, చిన్న కొట్టాలపల్లి (బాలుపల్లి), వెంకటాయచెరువు పాఠశాలలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నకొట్టాలపల్లి పాఠశాలలో ఉపాధ్యాయురాలు విధులకు హాజరు కాకపోవడం, గత ఐదు రోజుల నుంచి విధులకు డుమ్మా కొడుతున్నట్లు తెలుసుకొని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయురాలిపై చర్యల కోసం డిపిఓకు నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి గోదాసు రమణయ్య పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే విజయకుమార్

'బుజ్జి'కి మాజీ ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి: స్థానిక పిడతలపూడి రోడ్డులో నివాసముంటున్న షేక్ మౌలాలి అలియాస్ బుజ్జి(55) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు ఉదయం 5 గంటల ప్రాంతంలో ఆకస్మికంగా గుండెపోటు రావడంతో మృతిచెందారు. ఆయనకు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్, మద్దిపాడు ఏఎంసి మాజీ ఛైర్మన్ మారం వెంకారెడ్డి, టిడిపి జిల్లా నాయకులు మన్నం ప్రసాదు, గొల్లపూడి సుబ్బారావు, రాయపాటి రాంబాబు, షేక్ మోమిన్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి రామారావు, సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు, ముస్లిం యూత్ నాయకులు ఎస్కే రఫీ, కాజా, అణగారిన కులాల ఐక్యవేదిక నాయకులు ఎస్‌కె ఖాదర్‌బాషా, ముస్లిం సంఘాల నాయకులు నివాళులర్పించారు.

'గడప గడపకూ'లో పాల్గొనని ప్రముఖులు

ప్రజాశక్తి-వెలిగండ్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన నిర్వహిస్తున్న గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వెలిగండ్లలోని ప్రముఖ నాయకులు హాజరు కాకపోవడం గమనార్హం. గురువారం మండలంలోని రామలింగాపురం గ్రామంలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎంపిపి రామన మహాలక్ష్మి, జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, మాజీ వైసిపి కన్వీనర్, వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వరరెడ్డి, ప్రస్తుత జెసిఎస్ మండల కన్వీనర్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు పొల్లా సుబ్రమణ్యంతోపాటు పలువురు నాయకులు హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ తంతు గత కొంత కాలంగా జరుగుతున్నప్పటికీ నేడు మరింత తీవ్రతరమైందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ అసమ్మతిపై జిల్లా నాయకుల వద్ద కూడా చర్చలు జరిగిన విషయం పాఠకులకు విదితమే. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ నాయకుల మధ్య సయోధ్య కుదరడం లేదు. ఇంకా శాసనసభ్యులపై ఆరోపణలు, వ్యతిరేకతలు తీవ్ర స్థాయికి చేరాయి. రాబోయే రోజుల్లో ఈ నాయకులంతా ఏక తాటిపైకి వస్తారా... లేదా అనేది వేచి చూడాల్సిందే.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి: బెఫి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఆల్ ఇండియా బెఫి పిలుపు మేరకు ఒంగోలు రీజినల్ కార్యాలయం వద్ద యూనియన్ బ్యాంకు ఎంప్లాయీస్ ఆధ్వరంలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బెఫి మాజీ అధ్యక్షుడు శోభన్‌బాబు మాట్లాడుతూ బ్యాంకుల్లో సిబ్బంది కొరత ఉందన్నారు. వెంటనే ఖాళీలను భర్తీ చేయాలన్నారు. టెంపరీ, క్యాజువల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బెఫి జిల్లా ప్రధానకార్యదర్శి సురేంద్ర, జిల్లా రీజినల్ సెక్రటరీ బాలకోటయ్య, యుబిఇయు రాష్ట్ర కార్యదర్శి మహేష్, బెఫి సభ్యులు సాయి, చౌరీ, రాజేంద్ర, శ్రీలత, విద్యా ప్రియ, రాజేశ్వరి, పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు

పొట్టకూటి కోసం దేశాలకు వెళ్లి..

గుండెపోటుతో యువకుడి మృతి

ప్రజాశక్తి-కొమరోలు



దాసరి అంకయ్య (ఫైల్)

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం గోహారపల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. గోహారపల్లి గ్రామానికి చెందిన దాసరి అంకయ్య(37) పొట్టకూటి కోసం కువైట్ దేశానికి వెళ్లి గుండెపోటుతో అక్కడ మృతి చెందాడు. దాసరి అంకయ్యకు అఖిల, అర్చన అనే కూతుర్లు, 8 సంవత్సరాల అక్షయ్ అనే కుమారుడు ఉన్నారు. తండ్రిని పిల్లలు చివరి చూపు చూసుకునేందుకు, అంకయ్య మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు ప్రభుత్వం సహాయం చేయాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. భర్త మృతితో భార్య సుబ్బలక్ష్మమ్మ కన్నీరు మున్నీరుగా రోదిస్తోంది. గతంలో కూడా రెండు సంవత్సరాలు కువైట్‌కు వెళ్లి వచ్చి ఆర్థికంగా మళ్లీ ఇబ్బందులు పడుతూ ఉండడంతో ఇటీవలే దాసరి అంకయ్య కువైట్‌కు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంకయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.




టీటీడీ ఛైర్మన్‌ను సత్కరిస్తున్న డాక్టర్ బత్తుల

దేవాలయాలను అభివృద్ధి చేయండి

టిటిడి ఛైర్మన్‌ను కోరిన నాయకులు

ప్రజాశక్తి-శింగరాయకొండ: శింగరాయకొండ మండల పరిధిలోని దేవాలయాలను టిటిడి నిధులతో అభివద్ధి చేయాలని, శ్రీవరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వద్ద టిటిడి కళ్యాణ మండపం పనులు ప్రారంభించాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, శ్రీవరహాలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఛైర్మన్ పామర్తి మాధవరావు కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత శింగరాయకొండ శ్రీవరహాలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి టిటిడి నిధులతో కల్యాణ మండపం మంజూరైనట్లు తెలిపారు. నిర్మాణానికి అన్ని అడ్డంకులు తొలగిపోయాయని పనులు తక్షణమే మొదలుపెట్టే విధంగా చూడాలని కోరారు. మూలగుంటపాడులోని అమత డిగ్రీ కళాశాల పక్కన ఏర్పాటు చేస్తున్న శివాలయానికి నిధులు ఇవ్వాలని కోరారు. అన్ని పరిశీలించి టిటిడి నుంచి పూర్తి సహకారం అందించేందుకు కషి చేస్తానని కరుణాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెట్టి సూర్యచంద్రశేఖర్‌రెడ్డి, చుక్కా కిరణ్‌కుమార్, చొప్పర వెంకన్న పాల్గొన్నారు.



అంజయ్య దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ముగిసిన అన్నదానం

ప్రజాశక్తి-సంతనూతలపాడు: మండలంలోని ఎండ్లూరులో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న అయ్యప్పస్వాముల అన్నదాన వేడుకలు గురువారంతో ముగిశాయి. ఈ వేడుకలు వైసీపి గ్రామ అధ్యక్షుడు కుంచాల అంజయ్య వారి సతీమణి గ్రామ ఉపసర్పంచ్ వెంకటమారుతీదేవి ఆధ్వర్యంలో ఈ అన్నదాన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప భవాని శివ తదితర మాలధారులకు అన్నదాన సంతర్పణను ఏర్పాటు చేశారు. అన్నసంతర్పణ దాతలైన కుంచాల అంజయ్య వెంకట మారుతీదేవి దంపతులను, జడ్పీటీసీ దుంపా రమణమ్మ దుంపా చెంచిరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోమా పుల్లయ్య ఎంపిటీసీ వెంకటేశ్వరరావు మాలధారులు పాల్గొన్నారు.

మూడో రోజూ అంగన్‌వాడీల నిరసన


అద్దంకి తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ధర్నా


భట్టిప్రోలులో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి - అద్దంకి

అంగనవాడీ కార్యకర్తలకు అన్ని విధాలా ప్రభుత్వం మొండి చేయి చూపుతోందని, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు పి తిరుపతిరెడ్డి, జి శారద అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద గత మూడు రోజుల నుండి నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. అంగనవాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, రాజకీయ జోక్యాలు అరికట్టాలని కోరారు. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని అన్నారు. అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని అన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని అన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని కోరారు. ప్రీ స్కూల్స్‌ను బలోపేతం చేయాలని అన్నారు. ఆగిపోయిన సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు వెళుతున్నారన్న సమాచారంతో ఆశా కార్యకర్తలు, నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సందర్భంగా సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమ్మె అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. ఎందుకు పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఎస్ఐతో మాట్లాడారు. అనంతరం ఆశా వర్కర్లకు నోటీసులు అందజేసి విడుదల చేశారు.


పంగులూరులో మోకాళ్లపై నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన

పంగులూరు : న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగనవాడీ కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలు చేస్తున్నారు. పంగులూరులో కళ్లకు గంతలు కట్టుకొని, మోకాళ్లపై నిలబడి ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు, మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయని వినోద్‌బాబు మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మె ప్రభుత్వానికి కనువిప్పు కావాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు డి స్వర్ణలత, కల్పన, వరలక్ష్మి, ఆర్ ఇందిరా, మాధవి, ప్రసన్న, సుజాత, శారద, రజిని, అనూష పాల్గొన్నారు. ధర్నా శిబిరం వద్దకు వచ్చిన ఎంపిడిఒ రామాంజనేయులు, తహశీల్దారు పద్మావతి అంగనవాడీ కేంద్రాల తాళాలు ఇవ్వాలని కోరారు. అయితే కార్యకర్తలు తాళాలు ఇచ్చేందుకు నిరాకరించారు.

భట్టిప్రోలు : అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు పెంపుదల చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర అంశాలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష తహశీల్దారు కార్యాలయం వద్ద నిర్వహించారు. సిఐటియు నాయకులు జి సుధాకర్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు ఎన్నికల ముందు సిఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కంటే అదనంగా వేతనం ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

కొల్లూరు : అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కనీస వేతన పెంపుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. అంగనవాడీల సమ్మెకు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ సిబ్బందిని కట్టు బానిసల్లా చూస్తున్న జగన్‌రెడ్డి తీరు మాయని మచ్చని అన్నారు. అంగనవాడీల డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, సిపిఎం జిల్లా నాయకులు టి కృష్ణమోహన్, సిపిఎం మండల నాయకులు బి సుబ్బారావు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ఇంకొల్లు, చిన్నగంజాం, కారంచేడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు గురువారం నిరసన తెలిపారు. 3వ రోజు నిరసన సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎలిజిబెత్ రేఖ మాట్లాడారు. బొబ్బిలి ఎమ్మెల్యే బసంగి అనుచిత వ్యాఖ్యలు చేయటం వైసిపి ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. ఆ వ్యాఖ్యలు వెనక్కు తీసుకోకుంటే బొబ్బిలి ఎమ్మెల్యేపై రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేస్తాయిమని తెలిపారు. మోకాళ్ళపై కూర్చొని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, అంగన్వాడి నాయకురాళ్లు అనిత, హేమ, సరళ, జ్యోతి పాల్గొన్నారు.


కొల్లూరులో అంగన్‌వాడీ సమ్మెకు ఆనందబాబు సంఘీభావం

మార్టూరు రూరల్ : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే వరకు పోరుబాట ఆగదని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు తాళ్లూరి రాణి, పల్లెపోగు శ్యామల, రాజేశ్వరి, శాంతి డిమాండ్ చేశారు. 3వరోజు స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో ధర్నా చేశారు. అంగన్వాడీల సమ్మెపై బొబ్బిలి శాసనసభ్యులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు.

సంతమాగులూరు : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ప్రాజెక్టు కార్యాలయం వద్ద మోకాళ్ళ మీద నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల అధికారులను కలిసి తమ సమస్యలను విన్నవించారు. అంగన్వాడీల సమ్మెకు యుటిఎఫ్ నాయకులు పోతురాజు, వలి ఖాన్ సంఘీభావం తెలిపారు.

చెరుకుపల్లి : సమస్యలు పరిష్కరించకుండా సమ్మె విరమించమని కోరడం ప్రభుత్వ నిరంకుశ తత్వానికి నిదర్శనమని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, టిడిపి నాయకులు విమర్శించారు. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని టిడిపి నాయకులు దివి రాంబాబు కోరారు. తహశీల్దారు కార్యాలయంలో వద్ద ధర్నా శిబిరంలో టిడిపి, జనసేన, ఉపాధ్యాయ సంఘాల నేతలు సంఘీభావం ప్రకటించారు.

అమృత లూరు : అంగనవాడీ కార్యకర్తలు 3వ రోజు సమ్మె సందర్భంగా మోకాళ్లపై నిరసన తెలిపారు. సిఐటీయు నాయకులు బి అగస్టీన్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎం రత్న కుమారి, ఎస్ సుజాత, జి ప్రసన్నకుమారి, సరళ, జె సరిత, లక్ష్మి పాల్గొన్నారు.

చీరాల : అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల వాగ్దానం అమలు చేయాలని అంగనవాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి రేఖా ఎలిజబెత్ కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు, ఎన్ బాబూరావు పాల్గొన్నారు.



చీరాలలో మోకాళ్లపై అంగన్‌వాడీల నిరసన ధర్నా


కార్యకర్తల సమావేశంలో బాచిన కృష్ణచైతన్య

జగన్ అండతో వైసిపి జెండా ఎగుర వేస్తా

ప్రజాశక్తి - అద్దంకి

సిఎం జగన్మోహన్‌రెడ్డి అండతో వైసిపి తరపున పోటీ చేస్తానని, గెలిచి అద్దంకి సీటును జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామని శావ్ నెట్వర్క్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నేతలతో ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. గడిచిన నాలుగు సంవత్సరాల రెండు నెలల కాలంలో నియోజకవర్గ అభివృద్ధి, వైసిపి అభివృద్ధి కోసం అనునిత్యం శ్రమించానని చెప్పుకున్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు అన్ని సామాజిక తరగతులను కలుపుకోవడానికి గట్టిగా కృషి చేసినట్లు చెప్పారు. లబ్ధి పొందిన సామాజిక వర్గమే తనను శత్రువుగా భావించిందని అన్నారు. ఇబ్బందులు ఉన్నప్పటికీ వారికే సంపూర్ణ సహకారం అందించానని పరోక్షంగా రెడ్డి సామాజిక వర్గం గురించి మాట్లాడారు. తన ద్వారా ఇబ్బందులు పడిన సామాజిక వర్గమే తనకు దగ్గరగా నిలిచిందని ధన్యవాదాలు తెలిపారు. ఒకవోట రెండు వర్గాలు ఉన్నప్పుడు రెండు వర్గాలు, రెండు సామాజిక తరగతుల సారధ్యంలో నడుస్తున్నప్పుడు వారిని కలిపి ఉంచటం పెద్ద, పెద్ద నాయకులకు కూడా సాధ్యపడదని అన్నారు. మరి ఇక్కడ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. టిడిపి ముఖ్యంగా గొట్టిపాటి రవికుమార్‌ను ఓడించాలనే లక్ష్యంతోనే రాజకీయంగా పనిచేశానే తప్ప ఏ వర్గానికి వ్యతిరేకంగా పనిచేయలేదని అన్నారు. తనకు తెలిసి కానీ, తెలియక కానీ ఎవరైనా ఇబ్బంది పడి ఉంటే క్షమించాలని కోరారు. అందరినీ తన కుటుంబంగా చూసుకున్నానంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తనను వ్యతిరేకించే పదిమంది నాయకులు, టిడిపి చేసే ప్రచారాలు నమ్మవద్దని అన్నారు. కొన్ని దుష్ట శక్తులు అధిష్టానాన్ని తప్పు పట్టించాయని అన్నారు. మీ అందరి ఆశీస్సులతో అధిష్టానం పునరాలోచనతో రాబోయే ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేసి గెలుస్తానని అన్నారు. జగన్మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేయటమే మనందరి లక్ష్యమై ఉండాలని కోరారు. మాజీ శాసనసభ్యులు గరటయ్య మాట్లాడుతూ అధిష్టానం ఆలోచిస్తుందని అన్నారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తుందని అన్నారు. తిరిగి చైతన్యను అభ్యర్థిగా ప్రకటిస్తుందని అన్నారు. గెలిపించుకోవటానికి అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. సమావేశంలో మండల, గ్రామస్థాయి నేతల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అన్ని మండలాల వైసిపి కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.


ఆర్‌బికెలో రైతు సమస్యలపై అర్జీ ఇస్తున్న కొండయ్య

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

డిసెంబర్ 4, 5తేదీల్లో కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని గవినివారిపాలెం రైతులు ఆర్‌బికె కేంద్రం అధికారికి గురువారం వినతి పత్రం అందజేశారు. భారీ వర్షాల కారణంగా మినప చేలు ఉరకెత్తి పంట కుళ్లిపోయిందని తెలిపారు. మొక్కజొన్న, మిరప, వేరుశనగ, వరి పంటలకు తీవ్రంగా నష్టం జరిగిందని సిపిఎం నాయకులు పి కొండయ్య పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు సమగ్రంగా సర్వే చేసి పంట నష్ట వివరాలను రైతు వారీగా ప్రభుత్వానికి అందించాలని కోరారు. నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. ఎకరాకు రూ.25వేలకు తగ్గకుండా నష్టపరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎల్డిపి ఫెడరేషన్ నాయకులు సుందరయ్య, రైతు నాయకులు అంకమ్మరావు, గవినివారిపాలెం ఉపసర్పంచ్ గవిని నాగేశ్వరరావు, గవిని ప్రసాదు, నక్కల శ్రీనివాసరావు, నక్కల అంకయ్య పాల్గొన్నారు

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న మంజుదార్

ప్రజాశక్తి - బాపట్ల

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ పట్టణంలో 36గంటల ధర్నా చేపట్టారు. ఆశా వర్కర్ల యూనియన్, సీఐటీయు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన ఆశావర్కర్లు పాత బస్ స్టాండ్ వద్ద శిబిరంలో ధర్నాకు దిగారు. ధర్నాలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి ధనలక్ష్మి, సీఐటీయు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. తీవ్రమైన పని ఒత్తిడితో అనేకచోట్ల ఆశావర్కర్లు అనారోగ్యాలు పాలవుతున్నారని అన్నారు. కనీస వేతనాలు అమలు చేయడం లేదని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా 60ఏళ్లు దాటాక వట్టి చేత్తో ఇళ్లకు పంపుతున్నారని అన్నారు. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఎటువంటి ఇన్సూరెన్స్ చెల్లించడం లేదని అన్నారు. ఆశ వర్కర్ల కుటుంబాలకు భద్రత చూపించాలని కోరారు. సెలవులు లేవనే నెపంతో కక్ష సాధింపుకు పాల్పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకంలో పనిచేస్తున్న ఆశావర్కర్లకు సరైన భద్రత సదుపాయాలు కల్పించకుండా, ప్రభుత్వ ఉద్యోగులు అనే నెపంతో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కూడా అమలు చేయడం లేదని అన్నారు. ధర్నాలో ఆశావర్కర్ యూనియన్ జిల్లా నాయకులు వి వెంకటేశ్వరమ్మ, వాణి, శాంతకుమారి, దుర్గ, ఆశాజ్యోతి, ఏసమ్మ, బుజ్జి, నిర్మల పాల్గొన్నారు.

శిబిరం వద్దే నిద్ర

ప్రజాశక్తి - బాపట్ల

ఆశా కార్యకర్తలు 36గంటల ధర్నాలో భాగంగా గురువారం రాత్రి ధర్నా శిబిరం వద్దే నిద్రించారు. ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఎం దృష్టికి వెళ్ళేవరకు ఆందోళన కొనసాగిస్తామని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో డి బుజ్జి, సునంద, వాణి, వెంకటేశ్వరమ్మ, వీరలక్ష్మి పాల్గొన్నారు.


ధర్నా శిబిరంలో నిద్రిస్తున్న ఆశా వర్కర్లు

కనిగిరి వైసీపీలో మళ్లీ టెన్షన్

టికెట్ గ్యారెంటీ అని ప్రకటించిన నేతలకే తప్పని మార్పుతో సర్వత్రా చర్చ • అయోమయంలో సిట్టింగ్ ఎమ్మెల్యే • ఆశావహులలో రెట్టింపు ఉత్సాహం

ప్రజాశక్తి-కనిగిరి

తెలంగాణలో వచ్చిన ఫలితాలను చూసి ఖంగుతిన్న వైసిపి ఆంధ్రాలో ఎలాగైనా సరే మరోసారి అధికారంలోకి రావాలని వ్యూహాలకు పదును పెడుతోంది. అందులో భాగంగా నియోజకవర్గాలలో సిట్టింగ్ నేతలపై ఉన్న వ్యతిరేకతను పార్టీపై పడకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న సిట్టింగ్‌ల స్థానాలను మార్చుతోంది. ఈపాటికే కొన్ని నియోజకవర్గాల్లో మార్పులు జరిగాయి. ముందు ముందు మరెన్నో మార్పులు చోటు చేసుకుంటాయని ప్రచారం జరుగుతుండడంతో జిల్లాలోని సిట్టింగ్ నేతల్లో అయోమయం నెలకొంది.

టెన్షన్.. టెన్షన్..

పార్టీ అధిష్టానం కొత్తగా తీసుకుంటున్న నిర్ణయాలతో కనిగిరి వైసీపీలో మళ్లీ టెన్షన్ మొదలైంది. కనిగిరి సిట్టింగ్ నేతను అయోమయంలో పడవేసింది. ఒకపక్క సిట్టింగ్ నేతపై ప్రజా వ్యతిరేకత అధికంగా ఉన్న తరుణంలో సీట్ల మార్పుపై అధిష్టానం దృష్టి సారించడంతో సీటు దక్కుతుందో లేదో అన్న అనుమానం ఆ నేత పైనే కాకుండా వైసిపి శ్రేణులలోనూ గందరగోళం నెలకొనేలా చేసింది.


బుర్ర మధుసూదన్ యాదవ్

సీటు గ్యారంటీ అని ప్రకటించినా తప్పని మార్పు


ఇటీవల కనిగిరిలో జరిగిన సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభలో కనిగిరి సీటు సిట్టింగ్ నేతకేనని ప్రకటించినా జిల్లాకు చెందిన మంత్రి సీటు మార్పుతో సిట్టింగ్ నేతకు మళ్లీ టెన్షన్ మొదలయ్యేలా చేసింది. మంత్రి స్థాయిలోనే మార్పు జరిగితే ఇక తన పరిస్థితి ఏమిటని నియోజకవర్గ సిట్టింగ్ నేత అంతర్మథనంలో పడినట్లు ప్రచారం సాగుతోంది.

'సిట్టింగ్'ను కందుకూరు పంపిస్తారని ప్రచారం

తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్న సిట్టింగ్ నేత సీటు విషయంలో మార్పు తప్పదని, అతడిని కందుకూరు నియోజకవర్గానికి పంపిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

ఆశావాహులలో రెట్టింపు ఉత్సాహం

వైసిపి అధిష్టానం తీసుకుంటున్న సిట్టింగ్‌ల మార్పు నిర్ణయంతో నియోజకవర్గ సిట్టింగ్ నేతలో టెన్షన్ మొదలవగా టికెట్ ఆశిస్తున్న ఆశావాహులలో ఉత్సాహం రెట్టింపు అయింది. ఎవరికివారు సీటు దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. అధిష్టానం దృష్టిలో పడేవిధంగా పావులు కదుపుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో సీటు విషయంలో నెలకొన్న గందరగోళ పరిస్థితి కారణంగా కనిగిరి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు ఎవరివైపు ఉండాలో తెల్చుకోలేక సందిగ్ధ పరిస్థితుల్లో ఉన్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-దర్శి

స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తన కార్యాలయంలో దర్శి పుట్టబజారుకు చెందిన ఎస్‌కే మస్తాన్‌బికి రూ.80 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించారు. అదే విధంగా మండలంలోని వెంకటాచలంపల్లి నీలంపాటి అమ్మవారి గుడికి తన సొంత నిధుల నుంచి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, కౌన్సిలర్ వీసీ రెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం సిఐగా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-మార్కాపురం



మార్కాపురం సిఐగా ఆవుల వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. నెల్లూరు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సెల్- సిఐగా పనిచేస్తున్న ఆయన బదిలీపై మార్కాపురం వచ్చారు. మొన్నటి వరకు సిఐగా పనిచేసిన ఎం భీమానాయక్‌ను ఒంగోలు డిసిబిఆర్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడారు. శాంతిభద్రతలను పరిరక్షిస్తామని అన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

కంటి పరీక్షలు

ప్రజాశక్తి-దర్శి: ఈ నెల 17వ తేదీన పెన్షనర్లడే సందర్భంగా దర్శిలోని శ్రీసీతారామ దేవాలయంలో పెన్షనర్లందరికీ నరసరావుపేటకు చెందిన డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత పరీక్షలు నిర్వహిస్తారని అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ వెంకటరెడ్డి తెలిపారు. పెన్షనర్లందరూ ఆరోగ్యశ్రీ కార్డు, హెల్త్ కార్డు తీసుకుని రావాలని కోరారు.

జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎమ్‌గా ఏసుదాసు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్‌గా పి ఏసుదాసు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏసుదాసు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పాఠశాలల్లో తనిఖీ

ప్రజాశక్తి-టంగుటూరు

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఇఒ-2 తన్నీరు బాలాజీ తెలిపారు. మండలంలోని మర్లపాడు, ఎం నిడమలూరు, పొదవారిపాలెం ఎంపిపిఎస్ పాఠశాలలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు అన్ని రకాల వసతులను పాఠశాలల్లో కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వై.పాలెం టిక్కెట్ మంత్రి సురేష్‌కే ఇవ్వాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే టిక్కెట్ మంత్రి సురేష్‌కే ఇవ్వాలని ముస్లిం మతపెద్దలు పేర్కొన్నారు. గురువారం యర్రగొండపాలెంలోని రాజీవ్‌గాంధీ విశ్రాంతి భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా మాట్లాడుతూ మంత్రి సురేష్ యర్రగొండపాలెం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయనకు టిక్కెట్ ఇస్తే మంచి మెజార్టీలో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మండల సచివాలయ కన్వీనర్ ఎస్ఎం జబివుల్లా, మొగల్ కరిముల్లా బేగ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు గురిజేపల్లి వలి, షేక్ మునాఫ్, అమానుల్లా, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులపై చిన్నచూపు తగదు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం జడ్పి ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు వరల్డ్ డిజబుల్డ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో పి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను అగౌరవపరచకుండా, వారి వైకల్యం గురించి తప్పుగా మాట్లాడకుండా ఉండాలని విద్యార్థుల కు తెలిపారు. ఇళ్లలో కూడా వారిని బాగా చూసుకోవాలన్నారు. వారికి వైకల్యం సంగతి మరచిపోయి ముందుకు వెళ్లేలా పెంచాలని అన్నారు. అనంతరం వారికి ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు వారి వైకల్యాలను సైతం మరిచి పోయి పాల్గొన్నారు. ముందుగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో -2 మల్లు నాయక్, ప్రధానోపాధ్యాయుడు పిచ్చిరావు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ సాదిక్, ఐఈఆర్టీలు చెన్నకేశవులు, సురేష్, సిఆర్ఎంటిలు కోటేశ్వరరావు, మూర్తి, ఉపాధ్యాయులు నందగోపాల్, శేషారావు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.


పోస్టల్ ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న కందుల నారాయణరెడ్డి

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-మార్కాపురం

తపాలా శాఖలో ఉద్యోగుల సమ్మె మూడు రోజులుగా కొనసాగుతోంది. గురువారం నాటి ఆందోళనకు మద్దతుగా టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. తపాలా శాఖలో పనిచేసే సిబ్బంది సమస్యలు తక్షణమే కేంద్రం పరిష్కరించాలని కోరారు. ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనకు ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు బాలఅంకయ్య, కార్యదర్శి డి నారాయణరెడ్డి, కోశాధికారి ఆర్ కొండయ్య, సహాయ కార్యదర్శి డి మీరావలి నాయకత్వం వహిచారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో నినదిస్తూ పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. డివిజన్‌లోని తపాలా ఉద్యోగులు ఆందోళనలో పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం: తహశీల్దారు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఏసుక్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని తహశీల్దారు సాహిదా అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్‌రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాస్‌మూర్తి మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన శాంతిమార్గాన్ని మానవాళి అనుసరించాలన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆ దేవుని ఆశీస్సులు అందరూ పొందాలని ఆకాంక్షించారు. ఇతరుల పట్ల ప్రేమ, దయ కరుణ చూపాలని అన్నారు. పాస్టర్లు ఏసుక్రీస్తు పుట్టుకను గురించి వివరించారు. అనంతరం కేకును తహశీల్దారు సాహిదా కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్, ఏపిఎంలు కె గోపాలకృష్ణారెడ్డి, ఇందిర, మాణిక్యరావు, మండల విద్యాశాఖ అధికారి-2 కె నరసింహారావు, పాస్టర్లు జయరాజ్, ఆనందరావు, కోలా చార్లీ, సీసీలు వేల్పుల ఎజ్రా, యు రాజయ్య, జి రామయ్య, శరభయ్య, వెంకటరెడ్డి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వప్న, మాజీ మహిళ మండల సమాఖ్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, ఐసిడిసి సూపర్‌వైజర్లు, విఆర్ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న తహశీల్దారు సాహిదా

దర్శి ఎంపిడిఒగా హనుమంతరావు

ప్రజాశక్తి-దర్శి

దర్శి ఎంపీడీఓగా ఎన్‌వీఎల్ హనుమంతరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎంపీడీఓగా పనిచేస్తున్న కే కుసుమకుమారి కురిచేడుకు బదిలీ కావడంతో ముండ్లమూరు ఇన్‌ఛార్జి ఎంపీడీఓగా పనిచేస్తున్న హనుమంత రావును దర్శికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



విద్యార్థులకు విజ్ఞానం అవసరం

ప్రజాశక్తి-సిఎస్ పురం

విద్యార్థులకు చదువుతోపాటు విజ్ఞానం కూడా అవసరమని నల్లమడుగుల డిపిఈపి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ అహ్మద్ తెలిపారు. వైజ్ఞానిక విహారయాత్రలో భాగంగా గురువారం తమ పాఠశాల విద్యార్థులతో మండలంలో ప్రముఖ పర్యాటక క్షేత్రమైన భైరవకోనను సందర్శించారు. అక్కడ భైరవకోన విశిష్టత, జలపాతం గురించి విద్యార్థులకు వివరించారు. ఇలాంటి పర్యాటక క్షేత్రాల గురించి తెలుసుకోవడం వల్ల విద్యార్థుల్లో ఉత్తేజం, చైతన్యం కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు అనురాధ తదితరులు పాల్గొన్నారు.


భైరవకోన జలపాతాన్ని వీక్షిస్తున్న విద్యార్థులు

సమస్యలు పరిష్కరించని సమావేశాలెందుకు?

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం గ్రామ పంచాయతీ పరిధిలో సాధారణ సమావేశాన్ని గురువారం వార్డు మెంబర్లు బహిష్కరించారు. తమ వార్డుల లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకొని వెళ్లినా పరిష్కరించలేదని, అంతమాత్రానికి సమావేశాలెందుకని ప్రశ్నించారు. పలువురు వార్డు మెంబర్లు పేర్కొన్నారు. ముఖ్యంగా గత మూడు సంవత్సరాలుగా పారిశుధ్యం, విద్యుత్ సమస్య, కుక్కలు, దోమల బెడద, నీటి సౌకర్యం తదితర సమస్యలపై అధికారులు, సర్పంచ్ స్పందించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు సభ్యులు కదం స్వర్ణలత బాయి, నాలుగో వార్డ్ వెంకటేశ్వర్లు, ఐదో వార్డు ఇబ్రహీం, ఏడవ వార్డు అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా), 9వ వార్డు కంఠ రంగలక్ష్మి 13వ వార్డు నల్లబోతుల వెంకటమ్మ, 14వ వార్డు చాంద్‌బీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశాన్ని బహిష్కరించిన వార్డు సభ్యులు


ఆర్థిక సహాయం అందజేస్తున్న ఫోటో గ్రాఫర్లు

రూ.17వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలంలోని పేరలిపాడు గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ మోహన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబానికి రూ.17వేలు కర్లపాలెం ఫోటోగ్రాఫర్స్ అందరూ కలిసి ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. ఫోటోగ్రాఫర్స్ శ్రీనివాసరెడ్డి, ప్రసాద్, అశోక్, ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.


కంటి పరీక్షలు చేస్తున్న కె కిషోర్‌బాబు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి -రేపల్లె

పట్టణంలోని శ్రీ చైతన్య కాలేజీలో ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఐ కేర్ వ్యవస్థాపకులు కె కిషోర్ బాబు ప్రారంభించారు. 200మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. అతి తక్కువ ఖర్చుతో మందులు, కళ్లజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె కిషోర్ బాబు మాట్లాడుతూ కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే తాజా ఆకు కూరలు, విటమిన్ ఎ, పాలు ఆహారంలో ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ల్యాప్ టాప్స్, కంప్యూటర్లు అధికంగా వినియోగించ వద్దని అన్నారు. కంప్యూటర్ వినియోగం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఖర్చు లేకుండా కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకునే చిట్కాలను విద్యార్థులకు తెలిపారు. ఈ శిబిరం మూడు రోజులపాటు జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - బాపట్ల

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటికి టిడిపి, మీ మాటే – నా బాట, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. టిడిపి విధానాలను వివరిస్తూ మహిళలకు చీర, సంచి, టిడిపి అమలు చేయబోయే సంక్షేమ పథకాలను వివరించారు. టిడిపి అధికారంలోకి రాగానే మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పథకాలు చంద్రబాబు అమలు చేస్తారని తెలిపారు.


మహిళకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ జనార్ధన్

ముగ్గురి ప్రాణాలను కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - చీరాల

కుటుంబ కలహాలతో వాడరేవు సముద్ర తీరంలో ఆత్మహత్య చేసుకోడానికి వచ్చిన ఓ వివాహిత, ఆమె ఇద్దరు పిల్లలను పోలీసులు గురువారం కాపాడారు. చీరాల వైకుంఠపురంకు చెందిన గుగ్గిలం పావని తన ఇద్దరు చిన్న పిల్లలు జి లక్షిత్, జి శర్విత్ సాయిలతో సముద్రంలోపలికి వెళుతుండగా కొత్తపట్నం మెరైన్ సిఐ కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అక్కడే విధులు నిర్వర్తిస్తున్న మెరైన్ సిబ్బంది ఆశిస్తూ, ఎఎస్ఐ రాంబాబు, కె సురేంద్ర, పిసి రాజు, హెచ్‌జి ఎస్ శ్రీను వారిని సురక్షితంగా రక్షించారు. వారిని ఈపురుపాలెం స్టేషన్‌కు తరలించి ఎస్ఐ జనార్ధన్ కౌన్సిలింగ్ ఇచ్చారు.

హేతువాద లక్ష్యం 'మానవవాద జీవనం'

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

హేతువాద ఉద్యమ లక్ష్యం మానవవాద జీవన విధానమేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక రాడికల్ హ్యూమనిస్ట్ ఉద్యమ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు 2వ రోజు గురువారం నిర్వహించారు. భారత హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. అధ్యయన తరగతుల్లో భారత హేతువాద మానవవాద ఉద్యమ చరిత్ర అంశంపై ఏపి హేతువాద సంఘ ట్రెజరర్ కరణం రవీంద్ర బాబు మాట్లాడారు. 2500సంవత్సరాల హేతువాద, మానవ వాద ఉద్యమ చరిత్రను వివరిస్తూ చార్వాకులు, లోకాయితలు, బౌద్ధం, వేమన, మామిడి వెంకయ్య, సామినేని ముద్దు నరసింహం, త్రిపురనేని రామస్వామి, తాపీ ధర్మారావు, ఎంఎన్ రాయ్, ఆవుల సాంబశివరావు, రావిపూడి వెంకటాద్రి, వివిఎం తార్కుండే, శిబ్ నారాయణ రే, జెడి పరీఖ్, విబి కార్నిక్ తదితరుల చారిత్రాత్మక కృషిని వివరించారు. రాడికల్ హ్యూమనిస్ట్ ఉద్యమ చరిత్ర అంశంపై భారత హేతువాద సంఘ అధ్యక్షులు కుర్రా హనుమంతరావు మాట్లాడారు. హేతువాద ఉద్యమ లక్ష్యం మానవ వాద జీవన విధానం అన్నారు. మెక్సికో, రష్యా, చైనా, భారత విప్లవాల్లో పని చేసిన అనుభవంతో రాడికల్ హ్యూమనిస్ట్ ఉద్యమాన్ని రాయ్ ప్రారంభించారని అన్నారు. హేతుతత్వం, జ్ఞానం, సత్యం, స్వేచ్ఛ, నీతి ఉత్తమ మానవ విలువలని ప్రకటించారు. మనుషుల్లో సాంస్కృతిక భావవిప్లవం రావాలని అన్నారు. వైజ్ఞానిక వికాసం పెరగాలని అన్నారు. పార్టీ రహిత ప్రత్యక్ష ప్రజాస్వామ్యం సాధ్యం కావాలని తన కృషిని కొనసాగించాలని అన్నారు. రాయ్ కృషిని ఆవుల గోపాలకృష్ణమూర్తి, రావిపూడి వెంకటాద్రి కొనసాగించారని అన్నారు. రావిపూడి వెంకటాద్రి రచన రాడికల్ హ్యూమనిజం గ్రంథాన్ని షేక్ బాబు ఆవిష్కరించి, సమీక్షించారు. రావిపూడి విస్తారమైన అధ్యయనంతో గ్రంథాన్ని రచించారని అన్నారు. వైజ్ఞానిక విప్లవంతో స్వతంత్ర సహేతుక ఆలోచనను ప్రేరేపించాలని అన్నారు. చైతన్య కిరణ్ రచన మార్క్సిజం – మార్మికత గ్రంథాన్ని డాక్టర్ గుమ్మా వీరన్న ఆవిష్కరించారు. మార్క్సిజంలో అశాస్త్రీయత ఉందని అన్నారు. నియంతృత్వం పనికి రాదన్నారు. గతి తార్కిక భౌతికవాద సూత్రాలు అశాస్త్రీయాలు అన్నారు. ఆర్థికమే పునాది అనడం సరి కాదన్నారు. ప్రజల భావాల్లో మార్పు రావలసిన అవసరం ఉందన్నారు. మానవ విలువలు – మానవ వాదం అనే అంశంపై కుర్రా హనుమంతరావు మాట్లాడారు. హేతుతత్వం, జ్ఞానం, సత్యం, స్వేచ్ఛ, నీతి ఉత్తమ మానవ విలువలని అన్నారు. జ్ఞానాభివృద్ధి ని అనుసరించి విలువలూ అభివృద్ధి చెందవలసిన అవసరం ఉందన్నారు. షేక్ బాబు ప్రసంగిస్తూ మానవ విలువలకు పునాది మానవ అనుభవం, ప్రకృతి జ్ఞానం అవసరమని అన్నారు. మనుషులంతా సమానమనీ, మనుషులందరూ తమ శ్రేయస్సు కోసం తాము బాధ్యత వహించి మానవ విలువలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గుమ్మా వీరన్న రచన భారతీయ తత్వ దర్శనం – షడ్దర్శనాలు గ్రంథాన్ని మేడూరి సత్యనారాయణ ఆవిష్కరించి సమీక్షించారు. కార్యక్రమానికి కాకి రాజశేఖర్ వందన సమర్పణ చేశారు.



రాడికల్ హ్యూమనిజం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న షేక్ బాబు

కక్ష సాధింపునకు పాల్పడితే సహించేది లేదు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అధికారం ఉంది కదా అని వైసిపి నాయకులు తమ ఇష్టం వచ్చినట్లు కక్ష సాధింపు చర్యలకు పేపడితే సహించేది లేదని మాజీ మంత్రి, టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు హెచ్చరించారు. టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెస్తున్న టిడిపి నాయకులు రాష్ట్ర కార్యదర్శి తూనుకుంట్ల సాయిబాబాపై స్థానిక వైసిపి మూక దాడులు చేయాలని ప్రయత్నిస్తుందని అన్నారు. అదే జరిగితే రానున్న మూడు నెల్లో అధికారం టిడిపికి దక్కుతుందని అన్నారు. ఆ తర్వాత ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తి ఉండదని అన్నారు. స్థానికంగా ప్రజావ్యతిరేకత ఉండబట్టే మంత్రి నాగార్జునను ఆ పార్టీ అధిష్టానం మరో ప్రాంతానికి బదిలీ చేసిందని అన్నారు. ఇంట గెలవ లేని వ్యక్తి రచ్చ గెలుస్తాడాని ప్రశ్నించారు. రెచ్చిపోతున్న స్థానిక కార్యకర్తలకు తగిన గుణపాఠం తప్పదు అన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు రూ.60లక్షలు అవినీతికి పాల్పడి వైసిపి నాయకులు పంచుకున్నారని ఆరోపించారు. పంచాయతీలో అవినీతి అక్రమాలు పేరుకుపోయాయని అన్నారు. దాడులకు పాల్పడుతున్న నేరస్తులకు పోలీసులు కూడా వత్తాసు పలకడం విస్మయం కలిగిస్తుందని అన్నారు. సాయిబాబాని ఇంట్లోకి వెళ్లి దాడి చేయడమే కాక అతనిపై అట్రాసిటీ కేసు పెట్టడం, దానికి పోలీసులు సహకరించడం ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని అన్నారు. తాము అధికారం చేపట్టాక అందరి పరిస్థితి తెలుస్తామని హెచ్చరించారు. వైసిపిలో సుమారు 70మంది అభ్యర్థులను రాను ఎన్నికల్లో మార్పులు చేసేందుకు సిఎం సిద్ధపడుతున్నట్లు తెలిసిందని, అది వైసిపి అంతర్గత వ్యవహారం అయినప్పటికీ వైసిపి పట్ల ప్రజల్లో ఉన్న అసంతృప్తిని గమనించే ఇలాంటివి జరుగుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుకుంట్ల సాయిబాబా, రాయన ప్రసాదరావు, కనపర్తి సుందర్రావు, ఎడ్ల జయశీలరావు, రాపూరి ప్రసాద్, వై కరుణ శ్రీనివాసరావు, కుక్కల వెంకటేశ్వరరావు, సిరాజుద్దీన్, వేజెళ్ల సతీష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు


వైసిపిలో చేరిన వడ్డెర కుటుంబాలు

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని యనమదలలో 29 వడ్డెర కుటుంబాల వారు వైసిపిలో గురువారం చేరారు. వైసిపి పర్చూరు నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు వారికి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. బిసిల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. యద్దనపూడి వైస్ ఎంపిపి శ్యాంసన్, గ్రామ సర్పంచ్ పృథ్వి రాజ్ పాల్గొన్నారు.


క్రీడా సామాగ్రి అందజేస్తున్న ఎంపిపి లలితకుమారి

క్రీడా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు ప్రభుత్వం నుండి విడుదలైన క్రీడ సామాగ్రిని ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి చేతుల మీదగా సచివాలయ సిబ్బందికి గురువారం అందజేశారు. ఎంపీపీ లలితకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు 15సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ పాల్గొనేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖర్, యువ ప్యాడ్ ఊహారాణి, కార్యదర్శులు శ్రీనివాసరావు, రామ్‌కుమార్, అనురాధ, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో 'గెస్ట్ లెక్చర్స్'

ప్రజాశక్తి - వేటపాలెం


ఎఐసిటిఇ సహకారంతో డిసెంబర్ 11నుండి 16వరకు అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. అధ్యాపకులకు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం (ఇఇఇ) ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. ఎలక్ట్రికల్ వెహికల్స్‌పై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం జరుగుతున్నట్లు ఇఇఇ హెచ్‌ఒడి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎస్‌విడి అనిల్ కుమార్ తెలిపారు. తాడేపల్లిగూడెం ఎన్ఐటి నుండి పి శంకర్, జోద్‌పూర్ ఐఐటి నుంచి అబ్దుల్ గఫూర్ హాజరై అధ్యాపకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంకు తులసి నరసింహ ప్రసాద్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు.


సెమినార్‌లో ఎన్‌ఐటి ప్రొఫెసర్ పి శంకర్

కాపు సంక్షేమ సేన అధ్యక్షుడిగా సుధీర్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కాపు సంక్షేమ సేన మండల అధ్యక్షులుగా భట్టిప్రోలుకు చెందిన పానుగంటి సుధీర్ కుమార్ నియమితులైనట్లు జిల్లా అధ్యక్షులు మాదసాని బాలాజీ తెలిపారు. సుధీర్ కుమార్‌కు నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. సుధీర్ కుమార్ మాట్లాడుతూ కాపు సంక్షేమానికి తన వంతు బాధ్యతగా పనిచేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన యూత్ జిల్లా అధ్యక్షులు కోనపరెడ్డి శ్రీనివాసరావు, నియోజకవర్గ అధ్యక్షులు గాజుల నగేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


కాపు యువత అధ్యక్షులు

కొల్లూరు : కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు మాదసాని బాలాజీ, జిల్లా యూత్ అధ్యక్షులు కూనపరెడ్డి శ్రీనివాసరావు చేతుల మీదగా వేమూరు నియోజకవర్గ కాపు సంక్షేమ సేన యూత్ అధ్యక్షులుగా తాడిశెట్టి బాలాజీ, కొల్లూరు మండల అధ్యక్షులుగా వేలివల వెంకట బసవ రత్తయ్యను నియమించారు. కార్యక్రమంలో అమర్తలూరు, బట్టిప్రోలు, చుండూరు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

బైరెడ్డిని కలిసిన మేరిబాబు

ప్రజాశక్తి - చీరాల

బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని వైసిపి యువజన జిల్లా కార్యదర్శి యాతం మేరి బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. వైసిపి అధిష్టానం జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ అధికారికంగా ప్రకటించడంతో ఆయన సిద్ధార్థరెడ్డిని కలిసి పూలబొకే అందజేశారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని సీఎం చేసేందుకు కృషి చేయాలి అన్నారు.


బైరెడ్డితో యాతం మేరిబాబు

మిరప, పొగనారుకు పెరిగిన గిరాకీ

- మిరప మొక్క మూడు రూపాయలు
- పొగ మొక్క రూపాయిన్నర



నర్సరీలో నాటుకు సిద్ధంగా ఉన్న మిరప నారు

ప్రజాశక్తి - ఇంకొల్లు

పకృతి పగబట్టింది. ప్రభుత్వం సహాయం చేయలేదు. అయినప్పటికీ అందరికీ అన్నం పెట్టే అన్నదాత సాగుపోరులో మళ్ళీ ముందుకు సాగుతున్నాడు. అవసరమైన పంటలు మళ్లీ పండించడం కోసం ముందుకు కదిలాడు. దెబ్బతిన్న పొగ మొక్కల స్థానంలో మళ్లీ పొగ మొక్కలు నాటేందుకు, ఉరకెత్తిన మినప మొక్కలను తొలగించి మళ్లీ మొక్కలు నాటేందుకు సిద్ధమయ్యాడు. ఉన్న అప్పులకు తోడు మళ్ళీ అప్పులు చేసి భార్య మెడలో పుస్తెలు సైతం తాకట్టు పెట్టి పెట్టుబడులు పెట్టుటకు ముందుకు సాగాడు. ఇదే అదునుగా నారు పెంపకం దారులు ఆ నారుకు గిరాకీ పెంచారు.

మిరప నారుకు గిరాకీ

ఏడాది ప్రారంభం నుండి మిరప నారు అమ్మకాలు మందకోడిగా సాగాయి. గతంలో కన్నా విస్తృతంగా కొత్త నెట్లు ఏర్పాటు చేసి నారు పెంచడం తోపాటు నారుమడుల్లో నారు పెంచడం కూడా అధికంగా సాగటం వల్ల ఈ ఏడాది ఆరంభం నుండి మిరప నారు గిరాకీ తక్కువగా, కొంచం మంద కోడిగా అమ్మకాలు సాగాయి. దానికి తోడు వర్షాభావం వెంటాడింది. కాలువల్లో నీరు రాకపోవడంతో మిరప విస్తీర్ణం తగ్గింది. అయితే తుఫానుకు దెబ్బతిన్న మిరప తోటల స్థానంలో మళ్లీ మిరప మొక్కలు నాటడంతో పాటు దుక్కులు ఉన్న ప్రాంతాలలో కొత్తగా మిరప నాట్లు వేయటానికి రైతులు ఉపక్రమిస్తున్నారు. దీంతో మిరప నారుకు గిరాకీ ఏర్పడింది. తుఫాను ముందు వరకు హైబ్రిడ్ నారు మొక్క రూపాయి నుంచి రూపాయిన్నర లోపే దరపలకగా ఇప్పుడు ఆ మొక్క ధర రూ.2.50 నుంచి మూడు రూపాయలు పలుకుతుంది. ఎకరాకు దాదాపు 7500 మొక్కలు అవసరం అవుతాయి. ఈ లెక్కన ఎకరం నారుకే రూ.22వేలకుపైన ఖర్చు అవుతుంది. దీనికి తోడు అందనంగా నాటుకూలి రూ.4వేలు, వ్యవసాయం మరో రూ.2వేలు అవుతుంది.

పొగనారుకు గిరాకి

ఈ ఏడాది పొగనాట్లు ప్రారంభం నుండి పొగనారు గిరాకీ గానే ఉంది. మొదట్లో నారు మూట రూ.4వేలు అమ్మగా పొగనాట్లు ఊపొందుకునేసరికి వర్షానికి ముందు అదే మూట రూ.6వేలు అమ్మింది. ఇప్పుడు దెబ్బతిన్న పొగాకు చేలల్లో వాటిని తొలగించి మళ్లీ నాటు వేస్తున్నారు. వాటితోపాటు దుక్కులుగా ఉన్న పొలాలలో కొత్తగా పొగనాట్లు వేయటం ప్రారంభించారు. దీంతో నారు ధరకు రెక్కలు వచ్చాయి. ఒక్క మాట రూ.10వేల వరకు పడుతుంది. నారు పెంపకం దారులు ఒక్కో మూటకు వచ్చి 5వేల నుంచి 6వేలలోపే మొక్క ఇస్తారు. ఒక్క ఎకరాకు 8వేల నుంచి 9వేల వరకు ఒక మొక్కలు అవసరం అవుతాయి. రెండు ఎకరాలకు మూడు మూటల పొగనారు అవసరం అవుతుంది. ఈ లెక్కన ఒక్కో ఎకరానికి పొగనారు ఖర్చు రూ.15వేల వరకు పడుతుంది. దీనికి తోడు వ్యవసాయం, నాటుకూలి మరో రూ.4వేలు అదనంగా అవుతాయి. అయినప్పటికీ రైతులు మళ్ళీ పొగనాట్లు ప్రారంభిస్తున్నారు. ఆరుతున్న మెరక పొలాల్లో నాట్లకు ఉపక్రమించారు. ఈ లెక్కన ఒక్కొక్క పొగ మొక్కే రూపాయిన్నర, నాటు కూలీ మొక్కకు రెండు రూపాయలు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు.



ఉరకెత్తి పీకేయనున్న పొగ మొక్కలు



వైద్యపరీక్షలు చేస్తున్న పిహెచ్‌సి డాక్టర్ నిర్మల్‌కుమార్

చవిటిపాలెంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండలంలోని చవిటిపాలెం గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిహెచ్‌సి డాక్టర్ నిర్మల్ కుమార్ తెలిపారు. గత రెండు నెలలుగా గ్రామంలో ప్రతి కుటుంబంలో జ్వరాలు సోకి కీళ్ల నొప్పులతో బాధపడుతూ అనారోగ్యానికి గురయ్యారు. ప్రజాశక్తి కథనానికి స్పందించి గత మూడు రోజులుగా గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, సూపర్ వైజర్లు ప్రతి ఇంటిని సందర్శించి బాధితులను వైద్య శిబిరానికి తరలిస్తున్నారు. గ్రామంలో ప్రతి ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకొవాలని చెప్పారు. నీటిని కాచి చల్లార్చి త్రాగాలని చెప్పారు. దోమలు కుట్ట కుండా దోమతెరలు వాడాలని చెప్పారు. వైద్య శిబిరం నందు చికెన్ గున్యా వ్యాధిగా అనుమానించి రక్త నమూనాలు సేకరించి నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి, బాపట్ల జిల్లా హాస్పిటల్‌కు రక్త నమూనాలను పంపించినట్లు డాక్టర్ తెలిపారు. రెండు రోజుల క్రితం జిల్లా ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, జిల్లా మలేరియా అధికారి గ్రామాన్ని సందర్శించి జ్వరాలు ప్రబలం కాకుండా వైద్య సిబ్బందికి తగు సూచనలు చేసి వెళ్లారు. గ్రామంలో పేరుక పోయిన పారిశుద్ధ్యాన్ని సర్పంచి, కార్యదర్శి తొలగిస్తున్నారు. వీధుల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నారు. దోమలు ప్రబల కుండా వీధుల వెంట పాగింగ్ చేస్తున్నారు. జ్వరాలు, కీళ్ల నొప్పులు తగ్గేవరకు ప్రతిరోజు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఆరోగ్యశ్రీ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంపిపి లలితకుమారి

ఆరోగ్యశ్రీ నిధి పెంపుదల హర్షణీయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సిఎం జగన్మోహన్‌రెడ్డి పేదలకు వైద్యం చేరువ చేసేందుకు చేపట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5లక్షల నుండి రూ.25లక్షలకు పెంపుదల చేయటం హర్షనీయమని ఎంపీపీ డివి లలిత కుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్యశ్రీ బోచర్లను గురువారం ఆవిష్కరించారు. పాఠశాలలను నాడు నేడు పనులతో అభివృద్ధి చేశారని అన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రజలందరికీ అందించేందుకు ఆరోగ్య శ్రీ పథకాన్ని మూడింతలు రెట్టింపు చేసి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి తిరివిదుల ఉదయ భాస్కరి, ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖర్, పిఒపిఆర్డి ఊహారాణి, భట్టిప్రోలు, వెల్లటూరు పంచాయతీ కార్యదర్శులు కోట శ్రీనివాసరావు, రామ్‌కుమార్, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.



జీడి బట్టీల్లో తనిఖీలు చేస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారులు

కాటాలకు ముద్రలు తప్పనిసరి

ప్రజాశక్తి - వేటపాలెం

జీడి భట్టీల్లో కాటాలకు ముద్రలు తప్పనిసరిగా వేయించుకోవాలని తూనికలు కొలతల శాఖ జాయింట్ కంట్రోలర్ మాధురి హెచ్చరించారు. స్థానిక జిడి బట్టీల వద్దల తూనికలు కొలతలు శాఖ అధికారులు విస్తృతంగా గురువారం తనిఖీలు నిర్వహించారు. 30ఏళ్ల క్రితం కాటాలను చూసి అధికారులు విస్తు పోయారు. జీడిపట్టి యజమానులకు అధికారులు అవగాహన కల్పించారు. కాల్చిన గింజలను కార్మికులకు అందించేటప్పుడు కాటా వేస్తున్నారని అన్నారు. ఆ కాటాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కళ్ళు తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో ముద్రలు వేయించాల్సిందేనని చెప్పారు. మరోసారి ఆకస్మిక తనిఖీలకు వచ్చినప్పుడు ఇలాంటి పరిణామం ఎదురైతే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కంట్రోలర్ ఐజాక్, జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ ప్యారీ లిల్లీ, ఇన్స్పెక్టర్ కె నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయాలకు అప్పగింత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అంగన్వాడీలు నిరవధిక సమ్మె సందర్భంగా గత మూడు రోజులుగా అంగన్వాడి కేంద్రాలు మూసివేశారు. కేంద్రాల్లో ఉన్న పౌష్టికాహారం పాడైపోతుందనే నెపంతో జిల్లా ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు అందటంతో ఎంపీడీఓ గుమ్మ చంద్రశేఖర్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. సచివాలయాల సిబ్బందికి ఆ బాధ్యతను అప్పగించారు. మూసివేసి ఉన్న కేంద్రాల తాళాలను కార్యకర్తలు అప్పగించాలని, లేదంటే తాళాలు పగలకొట్టైనా కేంద్రాలు స్వాధీన పరుచుకొని, దానిలోని పౌష్టికాహారాన్ని పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అమత్తులూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్ ఫజరునిసా పాల్గొన్నారు.

కొల్లూరు : సిఐటియు నాయకులు బి సుబ్బారావు, పి మనోజ్‌ను పిలిపించి ఎంపీడీఓ మాట్లాడుతూ తమకు జాయింట్ కలెక్టర్ దగ్గర నుంచి ఉత్తర్వులు వచ్చాయని, అంగనవాడీ సెంటర్ తాళాలను సూపర్వైజర్లకు ఇవ్వమని కోరారు. బలవంతంగా నైనా సెంటర్ ఓపెన్ చేస్తామని తెలిపారు. తమ సంఘం నిర్ణయం మేరకు పనిచేస్తామని సిఐటియు నాయకులు తెలిపారు.

పంట నష్ట పరిహారం అందించాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం మండల కమిటీ తీర్మానించింది. స్థానిక యుటిఎఫ్ కార్యాలయం ఆవరణలో రైతు సంఘం సమావేశం గురువారం నిర్వహించారు. సీనియర్ నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాలకు నష్టపోయిన పంటల గురించి వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాలని అన్నారు. పంట నష్టం తీవ్రంగా ఉంది కాబట్టి సబ్బిడీపై విత్తనాలు ఇచ్చినా అదును పోయింది కనుక పంటల భీమా వర్తింపచేయాలని అన్నారు. పాక్షికంగా నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్బిడీ ఇవ్వాలని అన్నారు. కౌలు కార్డులతో నిమిత్తం లేకుండా సాగు దార్లను చూసి నష్టం జరిగిన పంటలను నమోదు చేసి రైతులను ఆదుకోవాలని తీర్మానించారు. సమావేశానికి నార్నె సింగయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో బండి సాంబయ్య, చిలుకూరి శ్రీనివాసరావు, మాదల అంజయ్య పాల్గొన్నారు.



రైతు సంఘం సమావేశంలో కందిమళ్ల రామకోటేశ్వరరావు

డాక్టర్ టాన్యా జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజా వైద్యురాలు డాక్టర్ టాన్యా జీవితం ఆదర్శనీయం, అనుసరణీయమని డాక్టర్ ఎన్ ఉదయిని పేర్కొన్నారు. డాక్టర్ టాన్యా 82వ జయంతి సందర్భంగా గురువారం బేతూన్ నర్సింగ్ హోమ్‌లో భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 100మంది పైగా మహిళలకు వివిధ రకాల పరీక్షలు చేశారు. ముందుగా టాన్యా చిత్రపటానికి డాక్టర్ టి పురుషోత్తమరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టాన్యా జయంతి సభలో డాక్టర్ ఉదయిని మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళా ఉద్యమ నేతగా ప్రకాశం జిల్లా ఐద్వా నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. డాక్టర్ రమణారెడ్డి క్యాన్సర్ పట్ల జాగ్రత్తలను వివరించారు. సభకు అధ్యక్షత వహించిన ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ డాక్టర్ టాన్యా తల్లిదండ్రులు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. జిల్లాలో డాక్టర్ యన్ రంగారావు, టాన్యా దంపతులు బేతూన్ నర్సింగ్ హోమ్‌ను స్థాపించి వైద్య సేవలు అందించటమే గాక సామాజిక చైతన్యాన్ని కలిగించే అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ పి స్వాతి, డాక్టర్ కృష్ణకుమారి, డాక్టర్ కళ్యాణి, ఐద్వా జిల్లా నాయకురాల్లు ఎన్ మాలతి, ఏ సీతామాలక్ష్మి, ఎస్‌కె నాగూర్, కె రాజేశ్వరి, బి రాజ్యలక్ష్మి, టి రమణమ్మ, బి పద్మ, ఎ రమణమ్మ, కె విజయలక్ష్మి, జె ప్రసన్న, పి రజని పాల్గొన్నారు.



డాక్టర్ టాన్య చిత్రపటానికి నివాళులు

ఎన్నికల శంఖారావ సభను జయప్రదం చేయండి : దామచర్ల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

యువగళం పాదయాత్ర ముగింపు సభ నెల్లిమర్ల నియోజకవర్గంలోని భోగాపురం మండలం పోలేపల్లిలో ఈనెల 20న జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఒంగోలు నియోజక వర్గ టిడిపి విస్తృతస్థాయి సమావేశం గురువారం గురువారం నిర్వహించారు. ఎన్నికల శంఖారావంను విజయవంతం చేయడానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. గ్రామాల్లో సమస్యలను టిడిపి అధికారంలోకి వచ్చాక పూర్తి చేసే బాధ్యత పార్టీ తీసుకుంటుందన్నారు. 22న సెమీ క్రిస్మస్ వేడుకలు అబేద్కర్ భవనంలో ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, వైవి సుబ్బారావు, కొఠారి నాగేశ్వరావు, పొదిలి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, కొల్లిపల్లి సురేష్, మాలెంపాటి కృష్ణారావు, బండారు మదన్, పోలవరపు వెంకట రామయ్య, డి శ్రీనివాసులరెడ్డి, నల్లమోతు గంగాధర్, పి వెంకటేశ్వరెడ్డి, గేనం సుబ్బారావు, దాచర్ల వెంకట రమణయ్య, రావుల పద్మజ, కె కుసుమకుమారి, ఆర్ల వెంకట రత్నం, షేక్ అజిమున్నీసా, నాళం నరసమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాజీ ఎంఎల్ఎ దామచర్ల జనార్ధన్

టి టెన్ క్రికెట్ టోర్నమెంట్ విజేత 'కొండపి'


విజేతలకు బహుమతులు అందజేస్తున్న సిఐ. నాయకులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రకాశం క్రికెట్ లీగల్ బై మాగుంట కొండపి నియోజకవర్గ స్థాయి టి టెన్ క్రికెట్ టోర్నమెంట్ గురువారంతో ముగిసింది. టోర్నమెంట్ విజేతగా కొండపి ఎన్ఆర్కె జట్టు నిలిచి రూ.50వేల నగదు బహుమతిని అందుకుంది. మూల గుంటపాడు జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రూ.30 వేల నగదును కైవసం చేసుకుంది. బెస్ట్ బ్యాట్స్‌మాన్‌గా టంగుటూరు చెందిన ఉదయ్‌కుమార్ రూ.5000 నగదును అందుకున్నారు. బెస్ట్ బౌలర్ మూల గుంటపాడకు చెందిన హర్ష రూ.5000, బెస్ట్ ఫీల్డర్ కలిగివాయికి చెందిన సుధీర్‌కు రూ.5000, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద కొండెపికి చెందిన ఆదిత్య రూ.5000 నగదును అందకున్నారు. బహుమతి ప్రదానోత్సవ సభలో సింగరాయకొండ దాచేపల్లి రంగనాథ్ మాట్లాడుతూ క్రికెట్‌పై మా గుంట కుటుంబం చూపిస్తున్న ఆదరణ యువ క్రికెటర్‌లో ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లం సత్యనారాయణ, తన్నీరు ధర్మరాజు, రావూరి ప్రవీణ్, షేక్ సలీంబాషా,మారం వెంకటాద్రిరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, యనమల మాధవి, ఎస్‌కె.పటేల్, షేక్‌మున్నా, మోటుపల్లి కిషోర్, షేక్ జిలాని, షేక్ రియాజ్ పాల్గొన్నారు.

తాళాలు పగులగొట్టి ..

అంగన్‌వాడీ కేంద్రాలు స్వాధీనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్థానిక వినుకొండ రోడ్డులోని బీసీ అంగన్‌వాడీ కేంద్రం తాళాలను ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, డిటీ ఉప్పలపాటి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో పగులగొట్టారు. స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నారు. **కంభం రూరల్ :** కంభం పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను సచివాలయ సిబ్బంది పగులగొట్టి స్వాధీనం చేసుకున్నారు. **సిఎస్ పురం రూరల్ :** పలు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను తహశీల్దారు నాగూర్ మీరా, ఎంపిడిఒ రామ చంద్రరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కప దేవవరం ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. **చీమకుర్తి :** మండల పరిధిలోని ఆర్ఎల్‌పురం,రామచంద్రాపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను రెవెన్యూ, పోలీసు, కార్యదర్శులు పగులగొట్టి స్వాధీనం చేసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులకొట్టడాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు,మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు ఖండించారు. **పెద్దదోర్నాల :** 114, 209 అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిడిఒ నాసర్‌రెడ్డి ఆధ్వర్యంలో తాళాలు పగులగొట్టారు. స్టాక్ స్వాధీనం చేసుకున్నారు. **కొండపి :** సిడిపిఒ, అంగన్‌వాడీ సూపర్ వైజర్ కొండపి జనరల్ స్కూల్‌లోని అంగన్‌వాడీ కేంద్రం, బీసీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని స్వాధీనం చేసుకొనేందుకు వెళ్లారు. అంగన్‌వాడీ తాళాలు పగలగొడుతున్న అధికారులను అడ్డుకున్నారు. **కనిగిరి :** కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌జిఒ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగులగొట్టేందుకు సచివాలయ సిబ్బంది రాగా అంగన్‌వాడీలు సిఐటియు నాయకులు తాళాలు పగులగొట్టకుండా సచివాలయ సిబ్బందిని అడ్డుకున్నారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి. కేశవరావు అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్. సుజాత హెచ్చరించారు. అంగన్‌వాడీలు సుశీల, రాధ, సిఐటియు నాయకులు ఎస్‌కె. బషీరా, శాంత కుమారి, యు.పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.


కంభంలో తాళం పగులగొడుతున్న అధికారులు

వినూత్న రీతిలో అంగన్‌వాడీల నిరసన

టిడిపి, కాంగ్రెస్, జనసేన పార్టీల మద్దతు

ప్రజాశక్తి -కొండపి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మోకాలపై కూర్చొని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ తమ చేత వెట్టి చాకిరి చేస్తున్న తమకు కనీస వేతనం కూడా ఇవ్వడం లేదని తెలిపారు. అంగన్‌వాడీల నిరసనకు సిఐటియు నాయకులు సంఘీబావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వందనం, వై.రూబెన్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు, **కనిగిరి :** తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిరసన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్‌జసుజాత, మనోరంజిత, రజిని, సీత, రాజ్యలక్ష్మి, నారాయణమ్మ, అమల, అనిత, కవిత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. **గిద్దలూరు రూరల్ :** టిడిపి అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు అశోక్‌రెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మధుసూదన్ యాదవ్, సిఐటియు నాయకుడు టి. ఆవులయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **మార్కాపురం :** అంగన్‌వాడీ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మె సిఐటియు, ఎఐటియుసి మద్దతు తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన అంగన్‌వాడీల ధర్నాలో కందుల నారాయణరెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు డికెఎం రఫి, ఎఐటియుసి జిల్లా నాయకులు అందె నాసరయ్య, టిడిపి తర్లుపాడు మండల కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి.సోమయ్య, పి.రూబెన్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **టంగుటూరు :** అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మెకు టిడిపి, జనసేన నాయకులు సంఘీభావం ప్రకటించారు. అనంతరం అంగన్‌వాడీలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు టంగుటూరి రాము, వేశపోగు మోజేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచి మద్దిరాల మమత, టిడిపి మండల అధ్యక్షులు కామని విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, జనసేన మండల అధ్యక్షుడు కందుకూరి రాంబాబు, నాయకులు మట్టా రమేష్, బ్రహ్మానందం, బత్తుల నాగరాజు, కోటా ప్రదీఫ్, టంగుటూరి కృష్ణ, ఏల్చూరి శ్రీరామ్, తాటిబండ్ల నాగరాజు, యాదల శ్రీను పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** అంగన్ వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాగులుప్పలపాడు బస్టాండ్ సెంటరులో సిఐటియు మరియు అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అంగన్‌వాడీల ధర్నా రైతు సంఘం తెలిపింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జె. జయంతి బాబు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు మాలంపాటి ప్రమీల, సిఐటియు మండల అధ్యక్షుడు రామారావు , కార్యదర్శి జి బసవపున్నయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మారెడ్డి వెంకాయమ్మ,ఈపూరి జయమ్మ,కాకర్ల భవాని, రజని,కల్యాణి,మస్తానమ్మ, రమ పాల్గొన్నారు. **మద్దిపాడు :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరింది. గురువారం నాటి సమ్మెను సిఐటియు జిల్లా నాయకుడు పూసపాటి వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నేరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సష్టించినా సమస్యలు పరిష్కరించే వరకూ అంగన్‌వాడీల సమ్మెను కొనసాగుతుందన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు రైతు సంఘం నాయకులు కనపర్తి సుబ్బారావు మద్దతు తెలిపారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు కోలాట ప్రదర్శన ద్వారా నిరసన తెలిపారు. అనంతరం మానవ హారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎన్.జయప్రద, రజిని, రాధా, ప్రమీల తదితరులు పాల్గొన్నారు. **దర్శి :** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని మూడో రోజు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మానవహారం, ప్రదర్శన నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలిపి తహశీల్దార్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు మాట్లాడారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ధనిరెడ్డి వెంకటరెడ్డి అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందు వెంకటేశ్వరరావు, నాయకులు అచ్చమాంబ, అజిత, తిరుపతమ్మ, లక్ష్మీ, పాతిమా, బాలమ్మ, పార్వతి, అనితకుమారి, పద్మావతి, ప్రశాంతి, నాగమణి పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** అంగన్‌వాడీల సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మూడో రోజూ సమ్మె చేపట్టారు. సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎంఌ రఫి, ఏరియా కో ఆర్డినేటర్ షేక్ అమీర్‌బాషా, సిపిఐ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, దేవెండ్ల శ్రీనివాస్, ఎఐటియుసి నాయకులు బాణాల రామయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గెంపూడి సుబ్బారెడ్డి. యుటిఎఫ్ నాయకులు శ్యాంరాజు, బాబులు నాయక్, బాలు నాయక్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **ఒంగోలు కలెక్టరేట్ :** అంగన్‌వాడీలపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం బాధాకరమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడ, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. ఒంగోలు నగరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న సమ్మెకు దామచర్ల మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులను ఆరోగ్యవంతంగా, మంచి పౌరులుగా తీర్చిదిద్దే బహత్తరమైన బాధ్యత నిర్వర్తిస్తున్న అంగన్వాడీలపై అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరమన్నారు. వారు చేస్తున్న సమ్మెకు తెలుగుదేశం పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించటం ఆనవాయితీగా మారిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలను నిర్బంధించి అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలు ఉప్పలపాటి నాగేంద్రమ్మ, కొఠారి నాగేశ్వరావు, బండారు మదన్, పి వెంకటేశ్వరెడ్డి, పసుమర్తి హగ్గయ్యరాజ్, వి.శేషంరాజు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా అన్నపూర్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకట లక్ష్మి, భారతి, మేరీ, సుజాత, పార్వతి, ఆదిలక్ష్మి, వై సుబ్బమ్మ, భాగ్యలక్ష్మి, ఉమా, శ్రీలత, హెల్పర్స్ నాయకురాలు బీబీ, అమల, కుమారి, విశ్రాంతమ్మ, డి సుబ్బమ్మ, సిపిఎం నాయకులు జి దావీదు, సిపిఐ నాయకులు తిరుమలయ్య, విశ్వరూప చారి తదితరులు పాల్గొన్నారు.


కొండపిలో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు


ఒంగోలులో మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్‌రావు


మార్కాపురంలో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు